

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప

ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని శాశ్వత లోక్‌అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అన్నారు. శనివారం శాశ్వత లోక్ అదాలత్ న్యాయ సేవలపై ఎస్‌కెఆర్ అండ్ ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత లోక్ అదాలత్‌లో ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం లభిస్తుందన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా 8639684279, 9963731698లో సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. పి. మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్. నాగమణి వైస్ ప్రిన్సిపల్, లెక్చరర్లు, స్టూడెంట్స్, సిబ్బంది, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్ ఎం. ఆదినారాయణ, ఎం. వి. సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్..క్రికెట్..

నేడు ఇండియా-ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్
ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీస్క్రీన్
జిల్లా యువతలో ఉత్కంఠ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాను క్రికెట్ ఫీవర్ పట్టుకుంది. మూడు వారాలుగా ఐసిసి దేశంలో క్రికెట్ ప్రపంచకప్ నిర్వహిస్తోంది. ఇండియా వరుసగా 9 లీగ్, సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో అప్రతిహత విజయాలతో దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. లీగ్, సెమీస్ దశలను దాటుకుని ఫైనల్‌కు చేరుకుని తుదిపోరుకు సిద్ధమైంది. ఆదివారం నాటి ఫైనల్ మ్యాచ్‌ల్లో విజయం సాధించిన జట్టు ప్రపంచ విజేతగా నిలవనుంది. ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు ప్రజల్లో ఎనలేని ఆసక్తి నెలకొంది. ఇండియాకు గట్టి ప్రత్యర్థిగా ఆస్ట్రేలియా నిలిచింది. ఇండియా, ఆస్ట్రేలియా జట్లు సమవుజ్జీలుగా పరిగణింపబడుతున్న నేపథ్యంలో క్రికెట్ గేమ్ పట్ల తీవ్ర ఉత్కంఠ నెలకొంది. క్రికెట్ పట్ల ఎనలేని ఆసక్తి కలిగిన అభిమానుల అభిరుచికి అనుగుణంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ స్క్రీన్, నగరంలోని పలు కూడళ్లలో పోస్టర్లను ఏర్పాటు చేసి లైవ్ మ్యాచ్‌ను తిలకించే ఏర్పాట్లు చేసింది.

పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేయనున్న కడప ఆర్ట్స్ కళాశాల మైదానం

ఏర్పాట్లలో జిల్లా క్రికెట్ అసోసియేషన్

కడప ఆర్ట్స్ కళాశాల మైదానంలో సెమీఫైనల్ వీక్షణ తరహాలోనే జిల్లా క్రికెట్ అసోసియేషన్ భారీస్క్రీన్‌ను ఏర్పాటు చేస్తోంది. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, భరత్‌రెడ్డి, అవ్వారు రెడ్డిప్రసాద్, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆర్ట్స్ కళాశాల మైదానానికి వేలాది మంది హాజరు కానున్న నేపథ్యంలో భారికేడ్ల సహాయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. వీక్షకులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని జిల్లా పోలీసులను కోరినట్లు సమాచారం. ఫైనల్ మ్యాచ్ కావడంతో మైదానం ఈలలు, కేకలతో ప్రతిధ్వనిం చనుంది.

బెట్టింగ్ భరతం పట్టేనా?

వర్తమాన ప్రపంచంలో సమవుజ్జీలుగా పరిగణన పొందుతున్న ఇండియా-ఆస్ట్రేలియా జట్ల మధ్య క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కావడంతో బెట్టింగ్ భారీ ఎత్తున సాగే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. ఒకవైపు పోలీసులు హెచ్చరికలు, మరోపక్క ఆధునిక సాంకేతికత సహాయంతో బెట్టింగ్ కొనసాగే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు. ఆధునిక యాప్‌లు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో బెట్టింగ్‌ను అడ్డుకోవడం కష్టసాధ్యమని చెప్పవచ్చు. సెమీస్ సందర్భంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసి పులివెందుల తదితర ప్రాంతాల్లో కొంతమంది బెట్టింగ్‌రాయుళ్లను అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో మిగిలిన బెట్టింగురాయుళ్లు మరిన్ని జాగ్రత్తలు తీసుకునే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది.

కులగణనలో అందరూ భాగస్వామ్యం కావాలి : జెసి

ప్రజాశక్తి - కడప

సదస్సులో మాట్లాడుతున్న జెసి గణేష్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కులగణన- 2023 జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనను విజయవంతం చేయాలన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు లబ్ధి అర్హులైన వారందరికీ చేరాలనే సదుద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. కుల ధ్రువీకరణ పత్రాలు లేక, అర్హత ఉన్నా కొందరు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పొందలేకపోతున్నారని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఈ సమస్యలన్నింటినీ పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోందన్నారు. సామాజిక, ఆర్థిక స్థితి, వారి కులవృత్తి, వారి విద్యా అర్హత తెలుసుకుని ప్రభుత్వ పథకాలు ఎంతవరకు ఉపయోగం చేకూర్చాయో గుర్తిస్తారని, సమాజంలో అన్నికులాలకు సమానత్వం తీసుకురావాల్సి ఉండడం లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కులగణన చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ నెల 27 నుంచి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి కులగణన చేస్తారన్నారు. కులగణనపై అధికారులు, సచివాలయ సిబ్బంది విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమసమాజ పునర్నిర్మాణకు చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాలుపంచుకుని, సర్వే అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ గంగాధర్‌గౌడ్, పిఆర్అండ్ఆర్‌డి సలహాదారు నాగార్జునరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు మధుసూధర్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీపీవో వెంకట్రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిటిడబ్ల్యుఓ, ఎస్సి కార్పొరేషన్ ఈడి డా. హెచ్. వెంకట సుబ్బయ్య, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి, మైనార్టీ కార్పొరేషన్ ఈడి డా. వి.బ్రహ్మయ్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఇమ్రాన్, వివిధ కులాల కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యువత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

యువత సమాజంలో ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నెహ్రూ యువ కేంద్ర డైరెక్టర్ ఎ. ఆర్ .విజయరావు పేర్కొన్నారు. కడప జిల్లా సందర్శనలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర, యూత్ ఫోర్స్‌లో వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేరీ దేశ్ మేరీ మట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుంచి మట్టి సేకరించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందించామని తెలిపారు. దేశ ఐక్యతను చాటే కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత సమాజంలో ఎదిగేందుకు అన్ని విధాల సహకారం అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం యువ భారత్ పోర్టల్ ప్రారంభించిందన్నారు. యువత ప్రతి ఒక్కరూ యువ భారత్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు రాజా, మల్లారెడ్డి,శంకర్,విజయ్,రవి శంకర్,సుబ్బారావు, మల్లికార్జున,నారాయణ, సుభాష్,సురేష్ , నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు శిరీష, సుగుణ,రంజిత్, సుబ్బయ్య, బాలాజీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అనుబంధ సంస్థలతో సమీక్ష

ప్రజాశక్తి - కడప

జిల్లాలో రాబోవు ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు పార్టీ జిల్లా అనుబంధ సంస్థలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్లకుంట శ్రీరాములు పార్టీ అనుబంధ సంస్థల నాయకులతో పార్టీ విజయం కోసం ఏమి చేయాలి, ఏ విధంగా ప్రజల్లోకి వెళ్లాలి అన్న విషయాలపై సుదీర్ఘంగా చర్చించి తగు సూచనలు సలహాలు చేశారు. సమీక్ష సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్యామలమ్మ, కాంగ్రెస్ పార్టీ సమాచార హక్కు చట్టం విభాగం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, కాంగ్రెస్ మానవ హక్కుల విభాగం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, చీకటి చార్లెస్, నర్రెడ్డి తులసి రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

నేడు అంతర్రాష్ట్రీయ పురుషుల దినోత్సవం

-ప్రముఖ సామాజికవేత్త షేక్ మహమ్మద్ రఫీ

ప్రజాశక్తి - కడప అర్బన్

అంతర్రాష్ట్రీయ పురుషుల దినోత్సవం ఆదివారం నగరంలోని ఆల్ సిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో నిర్వహించనున్నట్లు ప్రముఖ సామాజికవేత్త షేక్. మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి సామాజిక సేవ చేసే ప్రముఖులు పాల్గొనున్నట్టు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు సేవ చేయడమే ధ్యేయంగా 2000 సంవత్సరం నుంచి పని చేస్తున్నాని తెలిపారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా సమాజానికి సేవ చేసిన వారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల కంటే ఎక్కువగా కష్టపడుతూ విభిన్న ప్రతిభావంతులను సాధారణ పిల్లలుగా తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి షేక్. పర్వీన్ నాజ్ తనను వివాహం చేసుకుందని తెలిపారు. కడప కోర్టులో న్యాయవాదిగా ఉన్నారని చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోఒక మానసిక విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగం వచ్చేలా చేశామన్నారు. అల్-షిఫా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 2016లో మానసిక విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సాధించామని పేర్కొన్నారు భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ప్రభుత్వం పురుషుల దినోత్సవం జరపాలని విజ్ఞప్తి చేశారు.

సర్టిఫికెట్లు ఉపయోగకరం

ప్రజాశక్తి - కడప

ఎన్‌సిసి కేడెట్లకు అందించే ఎ, బి, సి సర్టిఫికెట్లు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఉపయోగపడుతాయని 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాజ్ కుమార్ థాపా అన్నారు. శనివారం తెలుగు గంగ కడప నగరంలోని తెలుగు గంగా కాలనీలో నిర్వమిస్తున్న కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. 2024 సంవత్సరం నుంచి ఎ,బి సర్టిఫికెట్ల కోసం పరీక్షలను కేడెట్లకు నిర్వహిస్తామన్నారు. అందుకు తగ్గట్లుగా క్యాడెట్లు సంసిద్ధులు కావాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, మహేష్, రాజు పరేడ్ శిక్షకులు అశోక్, గోపాల్ రెడ్డి, జగదీష్ ఆఫీసు సిబ్బంది సూపరిండెంట్ సరస్వతి, డేవిడ్, ఉమ, ప్రియ రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

పిఎంజె డైమండ్ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి- కడప అర్బన్

మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలకు వారికి ఇష్టపడే రీతిలో ఎన్నో అద్భుతమైన డిజైన్లతో కడప నగరంలో 32వ పీఎంజే డైమండ్ జ్యువెలరీ షోరూంను అందుబాటులోకి తెచ్చామని కంపెనీ ప్రతినిధులు రామ్ రెడ్డి, మహేష్ శ్యాంసింగ్, షోరూం మేనేజర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ సర్కిల్ వద్ద నూతనంగా పిఎంజే డైమండ్ జ్యువెలర్స్ షోరూమ్‌ను ఆర్‌టిసి చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నో అద్భుతమైన డిజైన్లతో డైమండ్ పొందుపరిచిన నెక్లెస్‌లు, రింగులు, ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గుమ్మ రాజేంద్ర నాథరెడ్డి, ఎపి సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్ రామ లక్ష్మణ్ రెడ్డి, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

మీడియాతో మాట్లాడుతున్న షోరూమ్ ప్రతినిధులు

సమగ్ర వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న డిఇఒ రాఘవరెడ్డి

పిల్లల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారి అభివృద్ధికి ఉపకరించే చక్కని వార్షిక ప్రణాళికలను తయారు చేయాలని డిఇఒ ఎద్దుల రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప నగరంలో స్కౌట్ హాలులో వార్షిక బడ్జెట్ ప్రణాళిక 2024- 25 తయారీపై జిల్లా స్థాయి సమావేశం మండల విద్యాశాఖ అధికా రులకు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, సిఆర్‌పిలకు జిల్లా ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ లక్ష్మీ నరసింహరాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పిల్లలకు అతి ముఖ్యమైన వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ విద్య హక్కు చట్టానికి అనుగుణంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు చేరువగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు దిశగా ప్రణాళికలు ఉండాలన్నారు. బడి బయట పిల్లలను, దివ్యాంగ విద్యార్థులను, వివిధ రకాల సామాజిక వర్గాలకు చెందిన పిల్లలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన ప్రణాళికల కోసం పాఠశాల అభివృద్ధి కమిటీలతో చర్చించి వార్షిక బడ్జెట్ ప్రణాళికలను తయారు చేయాల్సిందిగా సూచించారు. .ప్లానింగ్ కో - ఆర్డినేటర్ ప్రణాళికను కచ్చితమైన సమాచారం తో రూపొందించాలన్నారు. ప్రణాళిక రూపకల్పనలో పాఠశాల, గ్రామ స్థాయి, మండల స్థాయిలో విద్యాశాఖ అనుబంధ శాఖల అధికారులను, సిబ్బందిని సంప్రదించి సహకారం తీసుకోవాలన్నారు. 20న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, 22,23 తేదీల్లో హాబిటేషన్ స్థాయిలో గ్రామ సభలు ఏర్పాటు చేసుకొని ప్రణాళిక లను ఆమోదింప చేసుకోవాలన్నారు. 24 న మండల విద్యా ప్రణాళిక తయారు చేసి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయానికి పంపాలాన్నారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు డిఇఒ కార్యాలయం ఎపిఒ జాలాపతి పాల్గొన్నారు.

జీరో విధానాన్ని సత్వరమే ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న సలావుద్దీన్

రిజిస్ట్రేషన్‌లో శాఖలో ప్రైమ్ 2 పాయింట్ జీరో విధానాన్ని ప్రభుత్వం సత్వరమే ఉపసంహరించుకోవాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ డిమాండ్ చేశారు. శనివారం వైవి స్ట్రీట్‌లోని సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల14 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలో ప్రైమ్ 2 పాయింట్ జీరో విధానాన్ని తీసుకు రావాలని నిర్ణయించం ఏమాత్రమూ సమంజసం కాదన్నారు. ప్రభుత్వం చర్యలతో ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసే ఆస్తులకు సంబంధించి నూతన విధానంతో ఫిజికల్‌గా డాక్యుమెంట్లు ఇవ్వ కుండా ఫొటోస్టాట్ డాక్యుమెంట్లను అందిస్తున్నారని, ప్రజలు కూడా ఈ విధా నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. దస్తా వేజు లేఖర్ల వ్యవస్థను లేకుండా చేయడంతోపాటు ఎవిడెన్స్ చట్టాన్ని కూడా తొలగించే విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు ప్రైమ్ 2 పాయింట్ జీరో విధానంతో దస్తావేజుల, ఉపాధి కోల్పోవడంతో పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి ప్రజలు, తాము వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో విధానాన్ని అమలు చేయాలని, పాత విధానాన్ని ఉంచాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

ప్రజాశక్తి - కడప



రక్తదానాన్ని పర్యవేక్షిస్తున్న ఆర్ఎం

రక్తదానం ప్రాణ దానంతో సమానమని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కెనరా బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం రీజనల్ మేనేజర్ కె. మురళీమోహన్ అన్నారు. కెనరా బ్యాంకు 118వ వ్యవస్థాపక దినోత్సవంలో భాగంగా శనివారం కడప కెనరా బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో బ్లడ్ టు లీవ్ సహకారంతో, రిమ్స్ వైద్యుల పర్యవేక్షణలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో దాతలు ఇచ్చిన రక్తాన్ని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు అందజేస్తామని తెలిపారు. రక్తదాన శిబిరంలో 100 మందికి పైగా బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో బ్యాంకు డివిజనల్ మేనేజర్లు ఏ.వి. రాజశేఖర్, ఎం. ఆయుబ్, ఎస్. రమేష్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్. దుర్గాప్రసాద్, రీజనల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

కడప అర్బన్ : కడప నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలో ఉన్న ది కడప కో-ఆపరేటివ్ సొసైటీ కల్యాణ మండపంలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను కడప సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడు పి. జయభారత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా సహకార శాఖ అధికారి జి. సుభాషిని, గౌరవ అతిథులుగా జిల్లా సహకార ఆడిట్ అధికారి అరుణ కుమారి, కో-ఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, కో - ఆపరేటివ్ సబ్ డివిజన్ అధికారి వైఎస్‌సి. సత్యానందం, కడప సహకార గృహ నిర్మాణ సంఘంపాలకవర్గ సభ్యులు పి. వి. శేషారెడ్డి హాజరయ్యారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించినందుకు అతిథులు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులుపాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

చెన్నూరు : మండలంలోని రామనపల్లె ఎస్‌సి కాలనీకి చెందిన భూమన సుబ్బరాయుడు అనారోగ్యంతో మరణించడం మృతిచెందాడు. మృతుడు నిరుపేద కుటుంబం కావడంతో ఖర్చులకోసం అంబేద్కర్ యువ యువ సంఘం సభ్యులు శనివారం రూ. 2 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబంలోని యజమాని మృతి చెందితే మృతుని కుటుంబానికి అంత్యక్రియల కోసం సేవా సంస్థ ఆర్థిక సాయం చేస్తామని సంఘ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు గురవయ్య, పెంచలయ్య. బ్రహ్మం, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-కలసపాడు

నాయకులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల ంలోని సిద్ధమూర్తిపల్లెలో టీచర్ భాగ్యమ్మ కుమారుని వివా హ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. అనంతరం చిత్తా ఎస్టే ట్‌లోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలసపాడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని చెప్పారు. రాబోయే రోజుల్లో రైతులకు సహకార బ్యాం కును ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 2024 ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్తా సైనికునిగా పనిచేసే అత్యధిక మెజార్టీతో తిరిగి వైసిపికే పట్టం కట్టే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వాలంటీర్ నుంచి మండల స్థాయి నాయకుల వరకు పార్టీ విజయానికి శ్రమిం చాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సగిలి సుదర్శన్, జడ్‌పి టిసి అంకన గురివిరెడ్డి, ఎంపిపి బోధనబోయిన నారాయణ, మాజీ ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి, జె ఎస్‌సి మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, సహకార బ్యాంకు సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి పురుషోత్తంరెడ్డి, మహానంది పల్లె సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, లింగారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ రంగారెడ్డి, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దిశ చట్టంపై వ్యాసరచన పోటీలు

చెన్నూరు : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో నిరావ్యాహకులు కె.హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం దిశచట్టంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల విద్యార్థినులు 50 మంది పోటీలకు హాజరై పరీక్షలు రాశారు. కార్యక్రమంలో హెచ్ఎం పి.రత్నా దేవి, ఉపాధ్యాయులు బి.వీరశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

భూముల సర్వే ఆపాలని వినతి

కాశినాయన : మండల పరిధిలోని అక్కేమ్ గుండ్ల పొలంలో స్థానిక దళితులు దాదాపు 15 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్నారని, ఆ భూముల్లో అధికారులు సర్వే కొలతలు ఆపాలని శనివారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఇత్తడి నారాయణ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ అధికారులకు భూ కబ్జాదారులపై ఇంత ప్రేమ ఎందుకు అని ప్రశ్నించారు. 2017 నుంచి వ్యవసాయ కార్మిక సంఘం భూ పోరాటం చేసి దాదాపు ఆ ప్రాంత పేదలందరూ సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వమని తహశీల్దార్, కలెక్టర్‌కు విన్నవించినా పట్టించుకోలేదని వాపోయారు. అప్పటి కలెక్టర్ ఆరు గురురు తహశీల్దార్లను ఒక టీమ్‌గా ఏర్పాటు చేసి సర్వే చేయించారన్నారు. అలాంటి పొలానికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన శ్రీనివాసరెడ్డి అనే భూకబ్జాదారుడు 130, 132, 145, 146, 147, 144, 143, 133 సర్వే నంబర్లకు చలానా కడితే మండల ఇన్‌ఛార్జి సర్వేర్ శివకుమార్ భూ కొలతలకు పోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం శోచనీయమన్నారు. జిల్లా అధికారులు కబ్జాలపై దృష్టి సారించకపోతే మండలంలోని పేద దళితులు ఆత్మహత్యల శరణ్యమని వాపోయారు. కార్యక్రమంలో పేదలు జయరాజు, నరసింహులు, పోలయ్య, బాబు పాల్గొన్నారు

రాయలసీమకు తీరని ద్రోహం : పిసిసి

కడప : బిజెపి, వైసిపి ప్రభుత్వాలు రాయలసీమకు తీరని ద్రోహం చేశాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి అన్నారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 18 రాయలసీమ నామకరణ దినమని అన్నారు. రాయలసీమ అనే పేరు ఈ ప్రాంత వాసుల ఆత్మగౌరవానికి, ఆత్మాభిమానానికి ప్రతీక అన్నారు. కేంద్రంలోని మోడీ పాలనలో, రాష్ట్రంలోని జగన్ పాలనలో రాయలసీమకు నవమోసాలు, నవ దోషాలు జరిగాయని ఆవేదన చెందారు .రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వలేదు అన్నారు. విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదని తెలిపారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు ఈ రెండిట్లో ఒకటి రాయలసీమలో ఏర్పాటు చేయలేదని వాపోయారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా నదిపై నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవడం లేదని తెలిపారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాన్ని ఓడించి రెండు చోట్ల కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, మహమ్మద్ పఠాన్ అలీ ఖాన్, ఉత్తన్న పాల్గొన్నారు.

సొసైటీ ఏర్పాటు అభినందనీయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి

ప్రజాశక్తి - కడప

బైలాస్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

న్యాయవాదుల సంక్షేమం కోసం, వారికి అన్ని విధాలుగా లబ్ధి చేకూర్చే విధంగా 'కడప న్యాయవాదులు మ్యూ చువలీ ఎయిడెడ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ కో-ఆపరే టివ్ సొసైటీ' ని సీనియర్ న్యాయవాది, కడప బార్ అసోసియేషన్ ఉపా ధ్యక్షులు పి.ఎస్. బాలసుబ్రమణ్యం నేతృత్వంలో ఏర్పాటు చేయడం అభినం దనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి అన్నారు. శనివారం జిల్లా కోర్టులోని కడప బార్ అసోసియేషన్ సమావేశ హాలులో సొసైటీ భవనాన్ని ప్రారంభించారు. సొసైటీకి సంబంధించి తయారుచేసిన బైలాస్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సొసైటీని బాగా అభివృద్ధి చేసి న్యాయవాదులకు అండగా నిలిచి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. సొసైటీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో నాల్గవ అదనపు జిల్లా జడ్జి దీనబాబు, మొదటి అదనపు జిల్లా జడ్జి జి. గీత, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్ కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత, న్యాయమూర్తులు, సొసైటీ చీఫ్ ప్రమోటర్ జి. రామలింగారెడ్డి, కడప బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. టీ. జె. కెనడి, అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

కడప : చిన్న వయసు నుంచే పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎం. ప్రదీప్ కుమార్ అన్నారు. బాలల హక్కుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా శనివారం జడ్జి ప్రభుత్వ బాలుర గృహాన్ని సందర్శించి అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. విద్య హక్కు, నైతిక విలువలు, రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, జాతీయ జెండా, జాతీయ గీతం, రాజ్యాంగ సంస్థల పట్ల గౌరవం మొదలగు అంశాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సాం బశివరావు, చిల్డ్రన్ హోమ్ సూపర్డెంట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి-కలసపాడు

సమావేశంలో మాట్లాడుతున్న రోశన్న

మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న తెలిపారు. శనివారం మండలంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమాన్ని బద్వేల్ తెలుగుదేశం పార్టీ విజయమ్మ ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతల పల్లె రంతు పర్యవేక్షణలో మండల అధ్యక్షుడు, వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెముడురి నాగేంద్రరావు స్వగృహంలో తెలుగుదేశం పార్టీ బూతు కన్వీనర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోశన్న మాట్లాడుతూ ప్రస్తుతం వైసిపి చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే మళ్ళీ టిడిపి అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజల మీద వేస్తున్న అనేక పన్నుల భారాన్ని తొలగించాలంటే తిరిగి చంద్రబాబు నాయ కత్వం రావాలని, అందుకు బూతు కన్వీనర్ల నుంచి మండల స్థాయి నాయకుల వరకు కలిసికట్టుగా కష్టపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ ఉప మండల అధ్యక్షుడు, పట్టాభిరెడ్డి, తంబళ్లపల్లె నారాయణరెడ్డి, చెన్నారెడ్డి పల్లె శేఖర్ అన్న, వెంకట సుబ్బారెడ్డి, దేవరాజ్, రామాపురం రసూల్, శివారెడ్డి, సలీం, సయ్యద్, రవి, ప్రసన్న, లింగారెడ్డి పల్లె నుండి, రామ్మోహన్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, బాబు, బాలుడు, భద్రయ్య, సుధాకర్, గంగాయి పల్లె నుండి ఓబులేష్, తెల్లపాడు, ఈశ్వర్ రెడ్డి, రోసి రెడ్డి, సత్యం, బ్రాహ్మణపల్లి నుండి రమణారెడ్డి, పాత రామాపురం నుండి వెంకటసుబ్బారెడ్డి, రంగయ్య , పుల్లారెడ్డి పల్లి నుండి జయన్న పాల్గొన్నారు.

సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు 'ఎస్‌వి' విద్యార్థి ఎంపిక

కడప సిటీ : స్థానిక బాలాజీ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎం. ధనుష్ కుమార్ రెడ్డి సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వీర సుదర్శన రెడ్డి తెలిపారు. శనివారం కళాశాల వైస్ చైర్మన్లు ప్రకాష్ అంబవరం, ప్రదీప్ అంబవరం, ప్రిన్సిపల్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. రవి కుమార్ కలశాల సిబ్బంది ధనుష్ కుమార్ రెడ్డిని అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుదర్శనరెడ్డి

రోడ్లు అధ్వానం : భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - మైలవరం

రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానమని టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. తెలుగుదేశం-జనసేన ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రాకు దారేది కార్యక్రమంలో భాగంగా శనివారం జమ్మలమడుగు నుండి మైలవరం వెళ్లే రోడ్డుపై, చిన్న కొమెర్ల దగ్గర ఏర్పడిన గుంతల దగ్గర భూపేష్‌రెడ్డి సెల్ఫీ తీసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా రోడ్ల మీద దూసుకెళుతుంటే మన ఆంధ్రాలో మాత్రం ప్రజలు రోడ్ల మీద అడుగు తీసి అడుగు వేయలేకున్నారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో కొత్త రోడ్లు వేయకపోగా.. గుంతలు పడిన రోడ్లకు కనీసం మరమత్తులు కూడా చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి పరిశీలకులు రామకృష్ణ, నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు నాగార్జున, టిడిపి నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, మల్లికార్జున, అంకాల్ మహేష్, గోరిశెట్టి బాబు, రాజశేఖర్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, రామచంద్రుడు, భాస్కర్, బాబాపీర్, దావీదు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

నేనిచ్చానని సిఎం జగన్ చెప్పడం సిగ్గుచేటు

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

గత ప్రభుత్వాలలో ఇచ్చిన భూములు ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తానిచ్చానని చెప్పడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వరదరాజురెడ్డి పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ రోడ్డుని తన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలు నావాళ్లు అంటూ పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి పాత భూములను తాను రెగ్యూలరైజ్డ్ చేస్తున్నాననడం సమంజసం కాదన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి పేదలకు భూములు పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టారన్నారు. అనంతరం తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా నిరుపేదలకు భూములు పంచారన్నారు. ఇది కొత్తగా చేపట్టిన కార్యక్రమం కాదని, దీనికి వైసిపి ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం మరోసారి లిక్కర్ ధర పెంచి కూలినాలి చేసుకునే పేదవారి నడ్డి విరుస్తోందన్నారు. దశలవారీ మద్యపాన నిషేధం చేస్తానని, ఇప్పుడు ధరలు పెంచడమేంటని ఆయన ప్రశ్నిచారు. ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యేకు వ్యవసాయం మీద ఏమాత్రం అవగాహన లేదన్నారు. సమావేశంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకట కొండయ్య పాల్గొన్నారు .

ఐక్యంగా వైసిపి అరాచకాలను ఎండగట్టాలి

చాపాడు : టిడిపి, జనసేన కలిసికట్టుగా వైసిపి అరాచకలను ఎండగట్టాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. మైదుకూరు పార్టీ కార్యాలయంలో శనివారం ఇరుపార్టీల సమన్వయం కార్యచరణపై నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి, జనసేన పోత్తులో భాగంగా మైదుకూరులో కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలన్నారు. పార్టీ అధిష్టానం మేరకు ఉమ్మడి కార్యాచరణ చేపడుతూ స్థానికంగా వైసిపి అరాచకాలను అడ్డుకోవాలన్నారు. జనసేన ఇన్‌ఛార్జి మల్లోత్ర మాట్లాడుతూ టిడిపి అభ్యర్థిగా పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపునకు గట్టి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి బాబు, అన్నవరం సుధాకర్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, లక్ష్మీరెడ్డి, క్రిష్ణమూర్తి, శ్రీరాం పాల్గొన్నారు.

అధికారంలోకొస్తే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

వేంపల్లె : టిడిపి అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఆ పార్టీ మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు. శనివారం కుమ్మరాంపల్లెలో రెడ్డయ్య, బాల నర్సింహులు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, పిపి చెంద్రా యుడు, పోతిరెడ్డి శివ, మల్లికార్జున, చంటి, రామాంజనేయులు, పెద్దింటి లక్ష్మణ్, బాబా, మహమ్మద్ ఇనాయతుల్లా, మడక శ్రీనివాసులు, డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి, భానుకిరణ్, వెంకటయ్య, నందిపల్లి రామగంగిరెడ్డి, పీరా సాహెబ్, లాడెన్ బాషా, రమణ, మహబూబ్ షరీఫ్, గొటూరు నాగభూషణం, వీరబద్ర, కృష్ణ, ఈశ్వరయ్య, శ్రీరాంరెడ్డి, గండి మాజీ చైర్మన్ వెంకటస్వామి పాల్గొన్నారు.

తాటాకు చప్పళ్లకు టిడిపి కార్యకర్తలు భయపడరు

నిరంకుశ పాలన చేస్తున్న సిఎం జగన్ తాటాకు చప్పుళ్లకు టిడిపి కార్యకర్తలు భయపడరని ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్ అన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం రవికుమార్ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవి అక్రమ అరెస్టును ప్ల కార్డులతో ఖండించారు.నాయకులు రామచంద్ర, దేవేంద్ర, హరికృష్ణ, కృష్ణ నాయక్, నాగేష్, పాల్గొన్నారు.

కొత్త మోడల్స్, అతి తక్కువ ధరలు

- మొగల్ ఫర్నీచర్ షాపు యజమాని మహమ్మద్ రసూల్

మొగల్ ఫర్నీచర్ షాపులో ఆకర్షణీయంగా ఉన్న వస్తువులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

అత్యాధునిక డిజైన్స్‌తో పేద, మధ్య తరగతి, సంపన్న కుటుంబాలతో కలిసి కొన గలిగిన ప్రత్యేకమైన ఫర్నీచర్ షాపు ప్రొద్దుటూరు నడిబొడ్డున శివాలయం హోమస్‌పేట మోటులో ఉంది.. మొగల్ ఫర్నీచర్ షాప్. ఈ షాపులో సాధారణ టేకు, ఘన టేకు, ఎండిఎఫ్ టేకు ప్రజలకు సరసమైన ధరలకే దొరుకుతుందని ఆ షాపు యజమాని తెలిపారు. టేకు ప్రియులు షాపులో కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఉత్సాహం చూపుతున్నారు. ఇళ్లకు, పిల్లలకు అందరికీ నచ్చేలా డబుల్ కాట్ మంచాలు, దివాన్లు, టీ పాయ్‌లు, డైనింగ్ టేబుల్స్, కంప్యూటర్ టేబుల్స్, సోఫా సెట్లు, బీరువాలు, డ్రెస్సింగ్ టేబుల్స్ వివిధ రకాల డిజైన్స్‌తో తయారు చేసి ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. అందరినీ ఆకట్టుకునేలా ఫర్నీచర్‌తో షాపును అలంకరించారు. వినియోగదారులు ఫర్నీచర్ షాప్‌నకు వస్తే ఏ డిజైన్ కావాలన్నా ఆ డిజైన్‌ను షాప్ యజమాని అందుబాటులో ఉంచడం విశేషం. ప్రొద్దుటూరు నడిబొడ్డు అయిన శివాలయం వీధి హోమస్‌పేట మలుపు వద్ద సుధ సినిమా హాల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ షాపు ఇటు పట్టణ ప్రజలకు, అటు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండడం వల్ల గిరాకీ బాగా ఉందని నిర్వాహకులు తెలిపారు. కూలి చేసుకునే వారి నుండి ధనవంతుల వరకు ఎవరికి తగిన స్థాయిలో వారికి ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. సరసమైన ధరలు ఉండడంతో అన్ని వర్గాల ప్రజలు ఇక్కడ కొనుగోలు చేసేం దుకు సుముఖత (ఆసక్తి) చూపుతున్నారు. నాణ్యమైన టేకుతో ఫర్నీచర్ తయారు చేయించడం విశేషం. మరికొన్ని డిజైన్లను ప్రముఖ కంపెనీలైన పేప్స్, గ్రేట్‌స్లీప్ స్టోర్ తదితర రకాలను ఆయా కంపెనీల నుండి తెప్పించి.. ఉత్సాహవంతులకు అతి తక్కువ లాభాలతో విక్రయించడం తమ ప్రత్యేకత అని మొఘల్ ఫర్నీచర్ షాప్ యజమాని రసూల్ తెలిపారు.

ఇఎంఐ సదుపాయం..

అన్ని రకాల కార్డులకు ఇఎంఐ సదుపాయం కలదు. ఈ షాప్‌లో కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులకు నెలవారీ కంతుల ద్వారా చెల్లించవచ్చు.

నాణ్యత విషయంలో రాజీపడం..

నాణ్యత విషయంలో రాజీపడబోము. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ధరలు నాణ్యతను పరిశీలించిన తర్వాతే ఆ వస్తువుని తయారు చేస్తాం. ఆసక్తిగల ప్రజలు నాణ్యతను, ధరలను పరిశీలించి ఇతర షాపులలో, తమ షాప్‌లో ఉన్న తేడాను గమనించవచ్చు.

- మొగల్ మహమ్మద్ రసూల్, యజమాని

హోమస్‌పేట మోటులో ఉన్న మొగల్ ఫర్నీచర్ షాప్

ప్రజావసరాల కోసమే వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు అన్వేష్

స్థానిక పోలీస్‌స్టేషన్ వద్దనున్న హిందువులకు సంబంధించిన వితంతు కార్య నిర్వహణ స్థలాన్ని వాణిజ్య కాంప్లెక్స్‌కు కేటాయించడం సరైంది కాదని, ప్రభుత్వ స్థలాన్ని ప్రజా అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి అన్వేష్ అన్నారు. స్థానికంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూర్వం నుంచి స్థానిక మహిళలు భర్త చనిపోతే పెద్దకర్మ రోజు నిర్వహించే వితంతు కార్యానికి ఊరబావి వద్దకు చేరుకుంటారన్నారు. అప్పటి మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దాదాపు రూ.20 లక్షలతో నిర్మించిన గదులును కూల్చి వాణిజ్య కాంప్లెక్స్‌కు కేటాయించటం చట్ట విరుద్ధమని తెలిపారు. ఇందుకు విరుద్ధంగా శాసనసభ్యులు, మున్సిపల్ చైర్మన్ వాణిజ్య సముదాయాలకు భూమిపూజ చేయడం సరికాదన్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. శుక్రవారం జరిగే కౌన్సిల్ సమావేశం ఎజెండాలో ఈ విషయాన్ని పొందుపరిచి కౌన్సిల్ ఆమోదం తెలిపిన తర్వాతే నిర్మాణాలు చేపడతామని, అంతవరకు ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టబోమని తెలిపిన కమిషనర్ శనివారం ఉదయమే నిర్మాణానికి సంబంధించి భూమిపూజ జరుగుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. జిల్లా రెవిన్యూ ఉన్నతాధికారులు తక్షణం నిర్మాణాలను నిర్మించకుండా ఆపాలని అన్వేష్ డిమాండ్ చేశారు. దీనిపై కలెక్టర్, ఆర్‌డిఒ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ తామన్నారు. కాదని కాంప్లెక్స్ నిర్మాణం చేపడితే పోరాటాలు చేసైనా ఆపుతామని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ స్థలంలో ప్రయివేట్ కాంప్లెక్స్‌కు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

ర్యాలీ చేస్తున్న సంఘాల నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గట్టిగా నిలబడాలని పలు ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆ మేరకు వారు శనివారం శాంతిర్యాలీ నిర్వహించారు. వన్‌టౌన్ సర్కిల్ నుండి గాంధీరోడ్డు, టిబిరోడ్డు, రాజీవ్‌సర్కిల్ మీదుగా శివాలయం సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాలస్తీనా భూభాగం భౌగోళికంగా చాలా కీలకమైన స్థానంలో ఉందన్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్ ఖండాలకు మధ్యస్థానంలో పాలస్తీనా భూభాగం ఉంద న్నారు. ప్రపంచ రహదారులకు కూడలిగా ఉందన్నారు. దాని చుట్టూ ఉన్న దేశాల్లో అపారమైన చమురు గనులున్నాయన్నారు. ఈ గనులపై ఆధిపత్యానికి తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి తన మాట వినని దేశాలను బెదిరించేందుకు అమెరికాకు ఒక సైనిక స్థావరం కావాలన్నారు. ఆ స్థావరం పేరే ఇజ్రాయిల్ అన్నారు. పాలస్తీనా ప్రజలు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. తమ భూభాగం మీద అధికారం తమకే ఉండాలని కోరుకోవడం సహజమైన హక్కు అన్నారు. పాలస్తీనాను వారికే అప్పజెప్పాలన్నారు. పాలస్తీనాను స్వతంత్ర్య దేశంగా ప్రకటించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాలతోపాటు ముస్లింలు, మహిళలు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - చాపాడు


ఎస్.ఫైరోజ్‌బాషా, ఎస్ అనిల్‌కుమార్, చంద్రమోహన్

మైదుకూరు యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక ఆ యూనియన్ జిల్లా సహాధ్యక్షుడు వై రవికుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మండల అధ్యక్షుడుగా ఎస్.ఫైరోజ్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా ఎస్ అనిల్‌కుమార్, ట్రెజరర్‌గా చంద్రమోహన్, గౌరవ అధ్యక్షుడు రాం భూపాల్‌రెడ్డి, సహాధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, వెంకటేశ్వర్లు, రామయ్య, రత్న బాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జిఒ 117తో ప్రాథమిక పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం అవుతుందన్నారు. దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని తీసుకోస్తూంటే.. మన రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ విధానం తెచ్చి మరింత సంకట స్థితిలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రద్దయ్యే వరకు పోరాడుతామన్నారు. ఉద్యోగస్తులకు రావాల్సిన బకాయి, తదితర అంశాలపై భవిష్యత్తులో పోరాటం చేస్తామని తెలిపారు.

వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో శనివారం ప్రొద్దుటూరు, రాజుపాలెం మండల రైతులు, నీటి పారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు అని, దండగ కాదు పండగ అని చేసి చూపించిన నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన వారసుడు ముఖ్యమంత్రి జగన్‌కు వ్యవసాయం పట్ల ఎంతో గౌరవం ఉందన్నారు. 2012లో జరిగిన పంట నష్టాన్ని వైసిపి ప్రభుత్వ హయాంలో ఎంపీ అవినాష్‌రెడ్డి ఇప్పించారన్నారు. మైలవరం డ్యాం నుండి ఉప కాల్వలకు నీరు అందిస్తున్న ప్రతిపాదనను కలెక్టర్ ఆమోదించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతగా.. సోమవారం కలెక్టర్‌ను సన్మానించనున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాగే మైలవరం డ్యాం నుండి రైతులకు సాగునీరు అందించాలని కోరనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్ర మానికి రెండు మండలాల రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాచమల్లు కోరారు.

పాదయాత్రకు సర్పంచ్ సంఘీభావం

ప్రజాశక్తి - వేంపల్లె

2024 సార్వత్రిక ఎన్నికలలో వైసిపి విజయకేతనం ఎగుర వేయాలని ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన పాదయాత్రకు సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. ఎపి రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు బస్వరాజు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శనివారం వేంపల్లెకు చేరుకుంది. ఈ సందర్భంగా సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు మద్దతు పలికి గ్రామం చివరి వరకు పార్టీ కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బస్వరాజు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైసిపి 175కు 175 స్థానాలు గెలవాలని ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డు సభ్యుడు జాకీర్ ఉసేన్, 6వ సచివాలయ కన్వీనర్ నాగేష్, వార్డు మెంబరు సునీల్, భూషణ్, మహీర్, ముక్తియర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో అందని ప్రభుత్వ వైద్యం

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి వేళల్లో వైద్యులు నిర్లక్ష్యంతో వైద్యం అందడంలేదని సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి బ్రహ్మం ఆరోపించారు. స్థానికంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె ఆసుపత్రికి రాత్రి సమయంలో వైద్యం కోసం వచ్చే రోగులపై వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రి సమయంలో 108, ప్రయివేటు వాహనాల్లో వచ్చే రోగులకు సరైన వైద్యం చేయకుండా వచ్చిన వెంటనే కడప రిమ్స్‌కు రెఫర్ చేస్తున్నారని ఆరోపించారు. సాధారణ జ్వరం, జలుబు, దగ్గు వంటి వాటికి కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్న వైద్యుడు రామ్మోహన్, సిబ్బందిని జిల్లా వైద్య అధికారులు సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - ఖాజీపేట

బుడ్డాయపల్లెలో పర్యటిస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపికే పట్టం కట్టాలని మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. మండలంలోని బుడ్డా యిపల్లె గ్రామంలో శనివారం భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ ఇంటింటికి వెళ్లి టిడిపి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంచి వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, గోవిందు సుబ్బయ్య, రామానాయుడు, మామిళ్ళ కృష్ణారెడ్డి, పల్లె గంగాధర్, ఫరూక్ అహ్మద్, కమలాపురం గౌస్, నంద్యాల సుబ్బయ్య యాదవ్, ప్రతాప్‌రెడ్డి, త్రిపురవరం హరినాథ్‌రెడ్డి, రామసుబ్బయ్య, పిచ్చినాయుడు, కోటిం గురువాయిపల్లి శివారెడ్డి, దాసరి శ్రీనివాసుల యాదవ్, వీరయ్య పాల్గొన్నారు.

వేలం పాటలో రూ.4.45 లక్షల ఆదాయం

చాపాడు : మండల పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన టెంకాయల వేలం పాటలో రూ.4.45 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఇఒ శ్రీనివాసులు తెలిపారు. పిచ్చయ్య హెచ్చుపాట పాడి ఏడాదిపాటు టెంకాయల అమ్మకం చేపట్టేందుకు అనుమతి పొందారు. గత ఏడాది రూ.4.17 లక్షలు పలికింది. తలనీలాలకు నిర్వహించిన వేలం పాటలో ఎవరూ పాల్గొనకపోవడంతో రద్దు చేసినట్లు ఇఒ తెలిపారు.

ప్రతి లబ్ధిదారుడికి రేషన్ అందాలి

- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : జెసి గణేష్‌కుమార్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రతి లబ్ధిదారుడికి రేషన్ అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ హెచ్చరించారు. స్థానిక ఎంపడిఒ కార్యాలయ సభా భవనంలో శనివారం ఆయన ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి, ఎండియు ఆపరేటర్లు, డీలర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఎండియు ఆపరేటర్లు లబ్ధిదారులను ఇష్టానుసారంగా మాట్లాడడం చాలా తప్పు అన్నారు. రేషన్ పంపిణీలో తూకాలు అవకతవకలు జరుగుతున్నాయని, ఇక మీదట ఫిర్యాదు వస్తే ఉపేక్షించేదిలేదన్నారు. పులివెందులకు 482 క్వింటాళ్ల 93 కేజీలు బియ్యం ప్రత్యేక అలాట్మెంట్ వచ్చిందన్నారు. పంచదార, గోధుమపిండి, కంది బేడలు వందశాతం తెప్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉండేవారు మూడు నెలలకొ మారు వచ్చి రేషన్ తీసుకోవాలని ఆయన సూచించారు. రెండు వేల ముద్ర ్లలతో చాలా ఇబ్బందులు పడు తున్నామని, ఒక వేలిముద్రకే అన్ని సరుకులు వచ్చేలా చూడాలని ఎండియు ఆపరేటర్లు జెసి దృష్టికి తెచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ సమ స్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి గోవింద్ మోరే, ఆర్ఐ సుజిత్, వీఆర్వోలు, వీఆర్‌ఏలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

బియ్యం సరఫరాలో అక్రమాలకు తావివ్వొద్దు

సింహాద్రిపురం : రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు తావు లేకుండా సకాలంలో పంపిణీ చేయాలని తహశీల్దార్ మహబూబ్ బాషా సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఆయన ఎండియు ఆపరేటర్లు, రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సకాలంలో విని యోగదారులకు అందించాలన్నారు. కార్డుదారుల నుంచి చక్కెర, బియ్యం ఇతరత్రా వాటికి డబ్బులు అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐ షేక్షావలి పాల్గొన్నారు.

ధర్నాకు అనుమతివ్వాలని వినతి

పులివెందుల టౌన్ : ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని మండలాలోని అన్ని సెక్టార్లు పులివెందుల-1,2,3 సెక్టార్లు, సింహాద్రిపురం, తొండూరు, లింగాల సెక్టార్లు సోమవారం ఒకరు సెంటర్ నడిపి, మధ్యాహ్నం నుండి వారి సమస్యలు పరిష్కారానికి ప్రాజెక్టు ఆఫీసు ముందు నిర్వహించే ధర్నాకు అనుమతి ఇవ్వాలని పులివెందుల సిడిపిఒను కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపర్‌వైజర్ నాగేశ్వరికి శనివారం సిఐటియు అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రమిచ్చారు. కార్యక్రమంలో పులివెందుల సిఐటియు అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి సలీమా, మండల నాయకురాలు పద్మ, స్వప్న, కళ, స్రవంతి, సుబ్బలక్ష్మి, మమత, శ్రీలక్ష్మి, యంగమ్మ, భాగ్య, ప్రశాంతి పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

జమ్మలమడుగు రూరల్ : డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భార్గవి తెలిపారు. స్థానిక కోర్టు కార్యాలయంలో శనివారం ఆమె డిఎస్‌పి నాగరాజు, న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ కోర్టు పరిధిలో ఉన్న కానిస్టేబుళ్లు, డివిజన్ పరిధిలోని డిఎస్‌పి జోక్యం కల్పించుకొని అన్ని రకాల కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిన్న లక్ష్మయ్య, సిఐలు, ఎస్ఐలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.No. 354/2022

మోతుకూరి లక్ష్మీదేవి, W/o వెంకటసుబ్బయ్య, హిందూ 38 సం॥, నల్లింగాయపల్లె గ్రామం, కమలాపురం మండలం, కడప జిల్లా. ...వాది

Vs

గుద్దేటి వారాది, S/o పెద్దనరసింహులు, హిందూ,65 సం॥, దొమ్మరనంద్యాల గ్రామం, మైలవరం మం॥, వగైరా. ...1వ ప్రతివాది

సమను

పై నెంబరు దావాను వాది బాగపరిష్కారం కోరి 1వ ప్రతివాది అయిన నీ పైన మరియు జి.మునెమ్మ, జి.చంద్రశేఖర్‌ల పైన దాఖలు చేసివున్నాడు. అట్టి దావా నందు నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 21.12.2023వ తేది ఉ॥10.30 గం॥లకు స్వయంగా కానీ లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 21/12/2023

//By Order of the Court//

ఎస్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్.నెం.163/2018

పి.వెంకట చంద్రారెడ్డి, తండ్రి పుల్లారెడ్డి డి.నెం.1-3/565, అరవింద ఆశ్రమం రోడ్డు, వై.యం.ఆర్.కాలనీ, ప్రొద్దుటూరు, కడప జిల్లా ...వాది

Vs

యాదాల రాజ్‌కుమార్, తండ్రి బాలయ్య @ చంద్రశేఖర్, డి.నెం.3/653-7, గాయత్రి నగర్, వై.యం.ఆర్.కాలనీ, ప్రొద్దుటూరు, కడప జిల్లా ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్ మరియు నోటీసు

పై దావాలోని వాది నీపైన దావా ప్రామిసరీ నోటు బాకీనీ గురించి దావా దాఖలు చేసినాడు అందులో ఐ.ఎ.నెం.220/2018 పిటిషన్‌ను సదరు పిటిషన్ షెడ్యూల్ దాఖలు ఆస్తిని దావా తీర్పుకు ముందే జప్తు చేయవలయును అని కోరి పిటిషన్ దాఖలు చేసినాడు. పై దావా మరియు పిటిషన్ నందు మీరు హాజరు అగుటకు గాను 21.11.2023 తేదీన వాయిదా ఉంటునది. సదరు తేదిన నీవు ఖుద్దున గాని లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టు నందు పగలు 10.30 గం॥లకు హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనందుట నీ పరోక్షమందు సదరు దావా ఓ.ఎస్.నెం.163/2018 మరియు పిటిషన్ ఐ.ఎ.నెం.220/2018లను తీర్మానించబడును.

// By Order of the Court //

శ్రీ జింకా రవి, శ్రీ ఎం.సురేంద్రనాథ్ రెడ్డి
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

I.A.No. 188 of 2023 in Original Suit No. 64 of 2023.

Between
Makam Saraswathi, wife of Late Makam Subbarayudu, aged about 37 years, Hindu, Cultivation, resident of Tadigotla Village, Chinthakomma Dinne Mandal, Kadapa District.
...Petitioner/Plaintiff

And

R2) . Smt. Marri Kirthan, wife of Kunapuli Ravindranath, Daughter of Marri Venkateswarlu, aged about 29 years, Hindu, Home Maker, resident of D.No. 3/591-C, Upstairs, Bhavani Nagar, Proddatur Town, Kadapa District.
...Respondent/Defendant

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.08-12-2023 ఉదయం.10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం.సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప. సెల్ : 9440673990

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

I.A.No. 187 of 2023 in Original Suit No. 64 of 2023.

Between
Makam Saraswathi, wife of Late Makam Subbarayudu, aged about 37 years, Hindu, Cultivation, resident of Tadigotla Village, Chinthakomma Dinne Mandal, Kadapa District.
...Petitioner/Plaintiff

And

R2). Smt. Marri Kirthan, wife of Kunapuli Ravindranath, Daughter of Marri Venkateswarlu, aged about 29 years, Hindu, Home Maker, resident of D.No. 3/591-C, Upstairs, Bhavani Nagar, Proddatur Town, Kadapa District.
...Respondent/Defendant

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.08-12-2023 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం.సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప. సెల్ : 9440673990

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

Original Suit No. 64 of 2023.

Between
Makam Saraswathi, wife of Late Makam Subbarayudu, aged about 37 years, Hindu, Cultivation, resident of Tadigotla Village, Chinthakomma Dinne Mandal, Kadapa District.
...Petitioner/Plaintiff

And

R2). Smt. Marri Kirthan, wife of Kunapuli Ravindranath, Daughter of Marri Venkateswarlu, aged about 29 years, Hindu, Home Maker, resident of D.No. 3/591-C, Upstairs, Bhavani Nagar, Proddatur Town, Kadapa District.
...Respondent/Defendant

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.08-12-2023 ఉదయం.10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం.సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప. సెల్ : 9440673990

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

Insolvency Petition No 60 of 2018

Between:
Chinthala Ramakrishna Son of late Chinthala Narasimhulu, Hindu, aged about 45 years, tea-shop, residing in D.no.1/1005, Up-stairs, Yerramukkapalli, Kadapa City.
...Petitioner

And

R5) J.Venkata Subbaiah Son of J.Subbanna, Hindu, aged about 65 years, business, residing in D.No.22/258, Nagalakatta Street, Jammalamadugu, Kadapa District.
...Respondent No.5

NOTICE TO RESPONDENT No.5

Please take notice that the petitioner have filed the above I.P. is filed against you for loss in the business, the respondent are trying to detain the petitioner, for repayment of the amounts borrowed from them and the case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on **28-12-2023** before the said court and if you fail to appear, matter will be decided exparte.

//By Order of the Honourable Court//

M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate,
Kadapa
Cell: 9440673990

పబ్లిక్ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది తెలియజేయడమేమనగా రాయచోటి వెంకటసుబ్బయ్య, తండ్రి రాయచోటి ఎరుకులయ్య నివాసం ఖాదర్‌ఖాన్ కొట్టాలు, పాలెంపల్లి గ్రామం, కడప సిటీలో నివసించు నేను నా యొక్క విక్రయ దస్తావేజు, దస్తావేజు తేది:23-5-2007 దస్తావేజు నంబరు 4540/2007 చెన్నూరు వద్ద పోగొట్టుకున్నాను. సదరు ఒరిజినల్ దస్తావేజులో కింద కనపరచిన షెడ్యూల్ ప్రాపర్టీని నేను కడప పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఏడురోడ్ల బ్రాంచ్ నందు తనకా నిమిత్తము బ్యాంకు వారికి లోను నందు పెట్టదలుచుకున్నాను. లోకులకు ఎవరికైనా సదరు పెట్టదల చుకున్నాను.లోకులకు ఎవరికైనా సదరు షెడ్యూల్ ప్రాపర్టీ పై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఎడల వారం రోజుల లోపల బ్యాంకు వారికి ఫిర్యాదు చేయవచ్చును.

షెడ్యూల్

ఐటెం నెంబర్:1
కడప డిస్ట్రిక్ట్ కడప సబ్ డిస్ట్రిక్ట్ చెన్నూరు మండలం చిన్నమాచుపల్లి గ్రామ పొలం సర్వే నంబర్ 101/B నందు Ac.6-60 సెంట్లు పైకి Ac.0-20 సెంట్లు భూమి.
హద్దులు : తూర్పు: ఎరుకలయ్య భూమి, పడమర: కాజామీయ భూమి, ఉత్తరం: పంట కాలువ, దక్షిణం: పీఎం అమానుల్లా ఖాన్ భూమి.

ఐటెం నెంబర్ :2
కడప డిస్ట్రిక్ట్ కడప సబ్ డిస్ట్రిక్ట్ చెన్నూరు మండలం చిన్నమాచుపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 100, Ac.1-74 పైకి, Ac.0-87 సెంట్లు భూమి.
హద్దులు: తూర్పు: 13 సర్వే నెంబర్లు భూమి. పడమర: పీఎం గౌస్ మొదిన్ ఖాన్ భూమి, ఉత్తరం: 101/B లో డి.అహ్మద్ ఖాన్ భూమి, దక్షిణం: సర్వే నెంబరు 99 గల భూమి.

ఆర్. వెంకటసుబ్బయ్య
సెల్: 9010024639.